

ఎమ్మెల్యే సబితారెడ్డిని కలిసిన మురుకుంట్ల అరవింద్‌శర్మ, ఇతర నాయకులు

బాకీ కార్డు ఉద్యమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి

● మహేశ్వరం ఎమ్మెల్యే సబితారెడ్డి

ఎల్బీనగర్, అక్టోబరు 3(ఆంధ్రజ్యోతి): అసెంబ్లీ ఎన్నికల సమయంలో అమలుకు నోచుకోని హామీలను గుప్పించిన కాంగ్రెస్ పార్టీ నేతలు అధికారంలోకి రాగా నే వాటిని విస్మరించిందని మహేశ్వరం ఎమ్మెల్యే సబితారెడ్డి విమర్శించారు. దస రా శుభాకాంక్షలు తెలిపేందుకు శుక్రవారం క్యాంపు కార్యాలయంలో మహే శ్వరం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్‌శర్మ నాయకత్వంలో తన ను కలిసిన బీఆర్‌ఎస్ నాయకులతో ఆమె బాకీ కార్డు ఉద్యమంపై చర్చిం చారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ రాష్ట్ర ప్రజలకు చేస్తున్న మోసాలను ఎండగట్టేందుకు బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ బాకీ కార్డు ఉద్యమాన్ని చేపట్టిందన్నారు. బాకీ కార్డు ఉద్యమాన్ని ప్రజల్లో విస్తృతంగా తీసుకె ళ్లాలని ఆమె పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ ఆర్‌కేపురం వర్కింగ్ ప్రెసి డెంట్ కంచర్ల శేఖర్, డివిజన్ యూత్ వింగ్ మాజీ అధ్యక్షుడు శ్యాంగుప్తా, జగ న్మోహన్‌రెడ్డి, పెంబర్తి శ్రీనివాస్, భూపాల్‌రెడ్డి, రమేష్‌కురుమ, కపిల్ పాల్గొన్నారు.

వరద బాధితులకు బియ్యం పంపిణీ



వరద బాధితులకు బియ్యం పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బలాల

చాదర్‌ఘాట్, అక్టోబరు 3(ఆంధ్రజ్యోతి): మూసీ ఉగ్ర వరద ప్రవాహానికి ముందు జాగ్రత్త చర్యగా శాలివాహననగర్‌లోని సంప త్ హట్స్‌తో పాటు మరో రెండు గుడిసెవాసులను పున రావాస కేంద్రాలకు తరలిం చిన విషయం తెలిసిందే. వరద బాధితులను ఆదుకునే కార్యక్రమంలో భాగంగా సైదాబాద్ మండల రెవె న్యూ తహసీల్దార్ జయశ్రీ, పౌర సరఫరాల విభాగం ఒకటో సర్కిల్ ఏఎస్‌వో నర్సింగ్‌రాజ్‌తో కూడిన బృందం పునరావాస కేంద్రానికి చేరిన 150 వరద బాధిత కుటుంబాలను గుర్తించింది. మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బలాల దాదాపు వంద వరద బాధిత కుటుంబాలకు 10కిలోల చొప్పున బియ్యం పంపిణీ చేశారు. సంపత్‌హట్స్‌తో పాటు లక్ష్మీహట్స్, సాయిలు హట్స్‌కు చెందిన 150 మంది వరద బాధితుల్లో వంద కుటుంబాలకు బియ్యం పంపిణీ చేశారు. మిగతా 50 కుటుంబాలకు త్వరలో బియ్యం పంపిణీ చేయనున్నారు.

ఘనంగా శ్రీవారి బ్రహ్మోత్సవాలు

వనస్థలిపురం, అక్టోబరు 3(ఆంధ్రజ్యోతి): వనస్థలిపురం రెడ్‌ట్యాంక్ సమీ పంలోని ప్రసిద్ధ పద్మావతి సమేత వెంకటేశ్వరస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. అందులో భాగంగా శుక్రవారం స్వామి వార్లకు అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా భక్తులు అధిక సం ఖ్యలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చు కున్నారు. అనంతరం ఆలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించి, తీర్థ ప్రసా దాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ ఛైర్మన్ కె.లక్ష్మయ్య, ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, కోఛైర్మన్ గణపతి, జగదీశ్‌కుమార్ పాల్గొన్నారు.

ఆలయంలో నగదు రహిత టికెట్ కౌంటర్ ప్రారంభం

చంపాపేట, అక్టోబరు 3(ఆంధ్రజ్యోతి): చంపాపేట డివిజన్ కర్మన్‌ఘాట్ లోని హనుమాన్ ఆలయంలో భక్తులు నగదు రహిత టికెట్లు పొందేందుకు వీలు గా సేవా టికెట్ల మిషన్‌ను ఆలయ ఛైర్మన్ ఈదులకంటి సత్యనారాయణరెడ్డి ఆల య ఈవో ఎన్.లావణ్య, ధర్మకర్తలతో కలిసి గురువారం ప్రారంభించారు. ఈ సం దర్భంగా ఆలయ ఈవో మాట్లాడుతూ రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయశాఖ కమిష నర్ ఆదేశాల మేరకు నగదు రహిత సేవా టికెట్లు భక్తులకు అందించేందుకు అందుబాటులోకి తీసుకొచ్చినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మక ర్తలు, ఆలయ సిబ్బంది, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

కేంద్రమంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌కు కొప్పుల సన్మానం



కేంద్రమంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌ను సన్మానిస్తున్న కొప్పుల నర్సింహారెడ్డి

మన్సూరాబాద్, అక్టోబరు 3(ఆంధ్రజ్యోతి): కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌ను మన్సూరా బాద్ కార్పొరేటర్, జీహెచ్‌ఎంసీ బీజేపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. నగరంలోని హైటెక్స్‌లో శుక్రవారం జీటో కనెక్ట్-2025 ఎగ్జిబిష న్‌ను రాజనాథ్‌సింగ్ ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు. అనంతరం బేగంపేట విమానాశ్రయం నుంచి ఢిల్లీకి తిరుగు ప్రయాణమైన ఆయన్ను విమానాశ్రయంలో మర్యాదపూర్వకంగా కలిసి కొప్పుల నర్సింహారెడ్డి శాలుశాతో సన్మానించి ఘనమైన వీడ్కోలు పలికారు.

రాజ్‌నాథ్‌సింగ్‌కు వీడ్కోలు



రాజ్‌నాథ్‌సింగ్‌కు వీడ్కోలు పలుకుతున్న కార్పొరేటర్ ఆకు శ్రీవాణిఅంజన్

ఎల్బీనగర్, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి): నగరంలో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొని తిరిగి వెళ్తున్న కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌కు కార్పొరేటర్ ఆకుల శ్రీవాణిఅంజన్ వీడ్కోలు పలికారు. నగరంలోని హైటెక్స్‌లో శుక్రవారం జరిగిన జీటో కనెక్ట్-2025 ఎగ్జిబిషన్ లో ముఖ్యఅతిథిగా రాజ్‌నాథ్‌సింగ్ పాల్గొన్నారు. అనంతరం బేగంపేట విమానాశ్రయం నుంచి ఢిల్లీకి తిరుగు ప్రయా ణమైన ఆయనకు విమానాశ్రయంలో మర్యాదపూర్వకంగా కలిసిన శ్రీవాణి అంజ న్ శాలుశాతో సత్కరించి ఘనంగా వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో కార్పొరేటర్ పవన్‌కుమార్‌తో పాటు పలువురు బీజేపీ నాయకులు పాల్గొన్నారు.



తుర్కయంజాల్ మున్సిపాలిటీ మునగనూర్‌లో వేంకటేశ్వరస్వామి గర్భగుడి ఆలయ గడప పూజా..హోమం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన టీపీ సీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్, ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డికి గడ్డిఅన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ చిలుక మధుసూదన్‌రెడ్డి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా విజయదశమి శుభాకాంక్షలు తెలుపుతూ పండ్ల బుట్టను వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఏవీఎన్‌రెడ్డి, టీఎస్‌ఆర్‌డీసీ ఛైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, ఏఎంసీ వైస్ ఛైర్మన్ భాస్కర్‌చారి, ఏఎంసీ డైరెక్టర్లు జైపాల్‌రెడ్డి, అంజయ్య తదితరులు పాల్గొన్నారు. - అబ్దుల్లాపూర్‌మెట్, ఆంధ్రజ్యోతి



తెలంగాణ రాష్ట్ర నూతన డీజీపీగా బాధ్యతలు చేపట్టిన బత్తుల శివధర్‌రెడ్డిని శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేస్తున్న గ్రేటర్ హైదరాబాద్ రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షుడు సంరెడ్డి భుజంగరెడ్డి, తదితరులు - వనస్థలిపురం, ఆంధ్రజ్యోతి



ప్రత్యంగిరాదేవి ఆలయాన్ని దర్శించుకున్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావుకు జ్ఞాపికను అందజే స్తున్న ఆలయ కార్యదర్శి మునిపల్లె శ్రీనివాస్



వాసవీకాలనీలో అష్టలక్ష్మీ ఆలయ ఆవరణలో శమీపూజ నిర్వహిస్తున్న అర్చకులు



వనస్థలిపురం డివిజన్ సద్గురునగర్‌కాలనీలో పూజలు నిర్వహిస్తున్న కర్మాన్‌ఘాట్ ఆంజనేయస్వామి ఆలయ డైరెక్టర్ కంచర్ల కవిత తదితరులు



సైదాబాద్‌లో పల్లకీపై ఊరేగుతున్న విజయదుర్గమాత ఉత్సవమూర్తి



మన్సూరాబాద్‌లో రావణ దహనాన్ని ప్రారంభిస్తున్న స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి, మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్‌రెడ్డి



చంపాపేటలోని సుల్తాన్‌వాల్యాలో దుర్గామాత మండపంలో పూజలు చేస్తున్న టీపీసీసీ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు మిద్దెల జితేందర్ తదితరులు



మలక్‌పేట పోలీస్‌స్టేషన్‌లో ఆయుధ పూజా కార్యక్ర మంలో సౌత్ ఈస్ట్ జోన్ డీసీపీ చైతన్యకుమార్, అద నపు డీసీపీ శ్రీకాంత్, మలక్‌పేట ఏసీపీ సుబ్బిరామిరెడ్డి



దుర్గామాతకు పూజలు నిర్వహిస్తున్న త్రిపుర గవర్నర్ ఎన్.ఇంద్రసేనారెడ్డి, పక్కన బీజేపీ భాగ్యనగర్ జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ ఆవుల ప్రవీణ్‌యాదవ్

ఘనంగా విజయదశమి వేడుకలు

ఎల్బీనగర్, అక్టోబరు 3(ఆంధ్రజ్యోతి): విజయద శమి వేడుకలను గురువారం ఎల్బీనగర్, మన్సూరాబాద్, నాగోల్, హయత్‌నగర్, బీఎన్‌రెడ్డినగర్, వనస్థలిపురం, హస్తినాపురం, కర్మన్‌ఘాట్, చంపాపేట, లింగోజిగూడ, ఆర్‌కేపురం, సరూర్‌నగర్, గడ్డిఅన్నారం, చైతన్యపురి, కొత్త పేట, మలక్‌పేట, మూసారాంబాగ్, సైదాబాద్‌లతో పా టు బాలాపూర్, అబ్దుల్లాపూర్‌మెట్, హయత్‌నగర్ మండ లాల పరిధిలో ఘనంగా నిర్వహించారు. ఆలయాలు, మైదానాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమాల్లో శాస్త్రోక్తంగా శమీపూజ నిర్వహించిన అనంతరం జమ్మి ఆ కులను పరస్పరం ఇచ్చుకుంటూ శుభాకాంక్షలు తెలియజే సుకున్నారు. ఆ తర్వాత సంప్రదాయబద్ధంగా రావణ దహనం ఘట్టాలను ఏర్పాటు చేశారు. ఆర్‌కేపురంలోని శ్రీ ప్రత్యంగిరా పరమేశ్వరి ఆలయంలో జరిగిన శరన్నవ రాత్రుల మహాపూర్ణాహుతి కార్యక్రమం ఘనంగా నిర్వ హించారు. మహాపూర్ణాహుతి కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యు డు ధీరజ్‌రెడ్డి, కార్పొరేటర్ పవన్‌కుమార్ పాల్గొని అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారికి ఆలయ కార్యదర్శి మునిపల్లె శ్రీనివాస్ అమ్మవారి జ్ఞాపికను అంద జేశారు. కార్యక్రమంలో ఆలయ ప్రతినిధులు విఠల్‌శర్మ, నిఖిల్‌శర్మ, అరుణ, కృష్ణ, హేమ, కాలనీ ప్రతినిధి రామా రావు పాల్గొన్నారు. వాసవీకాలనీలోని అష్టలక్ష్మీ ఆలయం లో విజయదశమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆలయ ఆవరణలోని మైదానంలో ఏర్పాటు చేసిన కార్య క్రమంలో అర్చకులు శమీపూజ నిర్వహించారు. అనంతరం రావణాసుర దహనం చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

చంపాపేట, హస్తినాపురంలలో..

చంపాపేట: చంపాపేట, హస్తినాపురం డివిజన్లలోని ప్రజలు విజయదశమి వేడుక లను ఘనంగా భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. చంపాపేట డివిజన్ కర్మన్‌ఘాట్‌లోని హను మాన్ ఆలయంలో దేవి నవరాత్రులను పుర స్కరించుకొని దుర్గామాత రాజరాజేశ్వరీదేవి అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనమి చ్చారు. అనంతరం ఆలయంలో ఆలయ ఛైర్మ న్ ఈదులకంటి సత్యనారాయణరెడ్డి, ఈవో ఎన్.లావణ్య, ధర్మకర్తలు, భక్తులు హోమం, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయంలో విజయదశమి, శమీ పూజ, రావణ దహనం వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు గోపాల్‌రెడ్డి, దుర్గారెడ్డి, కొండ్ర సంతోష్‌కు మార్, దిండు ప్రవీణ్‌గౌడ్, సింగంశెట్టి శ్రీనివాస్, ఎను ముల రవీందర్‌రెడ్డి, తోకటి కిరణ్‌కుమార్, కవిత, విష్ణు వర్ధన్‌రెడ్డి, నాగరాజు, నరేష్, శ్రీనివాస్‌గౌడ్, రాజేశ్వరి, ఎక్స్ అఫీషియో మెంబర్ అంబప్రసాద్ పాల్గొన్నారు.

హయత్‌నగర్ : హయత్‌నగర్‌లో విజయ దశమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సంద ర్భంగా ముందుగా కాస్‌బాగ్‌లో కాషా యజెండాను ఆవిష్కరించారు. అక్కడి నుంచి గ్రామస్థులందరు నేతాజీ కాలనీ లోని దసరా వేడుకల మైదానానికి చేరుకు న్నారు. ఈ సందర్భంగా స్థానికంగా ఏర్పాటు చేసిన దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక కార్పొరే టర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి జమ్మి చెట్టుకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.



హయత్‌నగర్ నేతాజీ కాలనీలో జమ్మిచెట్టుకు పూజలు చేస్తున్న కార్పొరేటర్ నవజీవన్‌రెడ్డి, గ్రామస్థులు

అబ్దుల్లాపూర్‌మెట్: దేవి శరన్నవ రాత్రి వేడుకలు మండలంలో ఘనంగా ముగిశాయి. 9రోజుల పాటు దుర్గామాత కు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి న భక్తులు శుక్రవారం అమ్మవారిని స్థానిక చెరువుల్లో నిమజ్జనం చేశారు. కవాడిపల్లి కోదండరామచంద్రస్వామి ఆలయంలో ప్రతిష్ఠించిన అమ్మవారిని గ్రామంలో ఊరేగింపు అనంతరం స్థానిక పాతకుంటలో నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చ కుడు దివి లక్ష్మణాచార్యులు, విగ్రహ దాత ఎర్రకోల్ రవి యాదవ్, మాజీ సర్పంచ్ ఇరుగు చిత్తారి పాల్గొన్నారు.

మన్సూరాబాద్, నాగోల్‌లలో..

మన్సూరాబాద్: విజయదశమి వేడుకలను గురు వారం మన్సూరాబాద్, నాగోల్ డివిజన్ల పరిధిలో ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో స్థానిక కార్పొరేటర్, జీహెచ్‌ఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహా రెడ్డి, మాజీ కార్పొరేటర్, పోచమ్మ ఆలయ ఛైర్మన్ కొప్పుల విఠల్‌రెడ్డిలు పాల్గొని పూజల అనంతరం రావణ దహనం చేపట్టారు.



ఆర్‌కేపురం ఎన్‌టీఆర్‌నగర్ ఫేజ్-3లో టీం శక్తి ఆధ్వర్యంలో నిర్వహించిన విజయదశమి వేడుకల్లో శమీ పూజలో టీపీసీసీ ప్రతినిధి దేప భాస్కర్‌రెడ్డి

సైదాబాద్: దసరా ఉత్సవాలు సైదాబాద్, మాద న్నపేట పరిసర ప్రాంతాల్లో ఘనంగా జరిగాయి. సైదా బాద్ మాతామైదాన్‌లోని విజయదుర్గమాత ఆలయం, జీవనజ్యోతి సంఘంలోని జయదుర్గాదేవి ఆలయం, ఇంద్రప్రస్థ కాలనీలోని అభయాంజనేయస్వామి ఆ లయం, పల్టన్‌లోని హరిహరక్షేత్రం, కరన్‌బాగ్‌లోని మల్లికార్జునస్వామి ఆలయాలు విజయదశమి సంద ర్భంగా భక్తులతో కిటకిటలాడాయి.



మాజీ మంత్రి దేవేందర్‌గౌడ్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న బబ్బురు దేవేందర్‌గౌడ్, పురం యాదగిరిరెడ్డి, బాల్‌రాజ్‌గౌడ్, భూకైలాస్‌గౌడ్



కర్మన్‌ఘాట్‌లోని హనుమాన్ ఆలయంలో శమీపూజలో పాల్గొన్న ఆలయ ఛైర్మన్ ఈదులకంటి సత్యనారాయణరెడ్డి, ఈవో ఎన్.లావణ్య, ధర్మకర్తలు, భక్తులు



స్నేహపురికాలనీలో శరన్నవరాత్రి విజయదశమి వేళ రావణదహన ఘట్టం



మాజీ ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్‌రెడ్డికి దసరా శుభాకాంక్షలు తెలుపుతున్న అబ్దుల్లాపూ ర్‌మెట్‌కు చెందిన ఆ పార్టీ నాయకుడు మొగుళ్ల జీవన్‌రెడ్డి



విజయదశమి సందర్భంగా పతాకాన్ని ఆవిష్కరిస్తున్న మూసారాంబాగ్ కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మీరెడ్డి

ఘనంగా ఎమ్మెల్యే రంగారెడ్డి పుట్టిన రోజు వేడుకలు

అబ్దుల్లాపూర్‌మెట్, అక్టోబరు 3(ఆంధ్రజ్యోతి): ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి పుట్టిన రోజు వేడుకలను గురువారం ఆయన అభిమానులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని తొర్రూర్ క్యాంప్ కార్యాలయానికి అబ్దుల్లాపూర్‌మెట్ మండలం, పెద్దఅం బర్‌పేట్ మున్సిపాలిటీ నుంచి భారీగా కాంగ్రెస్ శ్రేణులు పోటెత్తారు. గురువారం ఉదయం నుంచే క్యాంప్ కార్యాలయం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ఆయన అభిమానులతో సందడిగా మారింది. మల్‌రెడ్డి రంగారెడ్డిని కలిసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపేందుకు పోటీప డ్డారు. గడ్డిఅన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ చిలుక మధు సూదన్‌రెడ్డి, కాంగ్రెస్ మున్సిపల్ అధ్యక్షుడు కొత్తపల్లి జైపాల్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ బింగి దేవదాసుగౌడ్, మున్సిపల్ మాజీ ఛైర్‌పర్సన్ పండుగుల జయశ్రీరాజు, మాజీ వైస్ ఛైర్మన్ సిద్దంకి కృష్ణారెడ్డి, కౌన్సిలర్లు గ్యారల శ్రీనివాస్‌గౌడ్, పసుల రాజేందర్, మాజీ సర్పంచ్ వెంకటేష్ కరిమెల, కవాడి శ్రీనివాస్‌రెడ్డి, కోట ప్రభాకర్‌రెడ్డి, ఎర్రకోల్ రవియాదవ్, మందు గుల శ్రీశైలంగౌడ్, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే మల్‌రెడ్డికి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలుపుతున్న మాజీ కౌన్సిలర్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు శ్రీనివాస్‌గౌడ్ తదితరులు



మల్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న మున్సిపల్ మాజీ ఛైర్‌పర్సన్ జయశ్రీరాజు తదితరులు

నిషేధిత ఈ సిగరెట్లు విక్రయిస్తున్న ఇద్దరి అరెస్ట్

సంతోష్‌నగర్: నిషేధిత ఈ సిగరెట్లు విక్రయిస్తున్న ఇద్దరిని ఐస్‌సదన్ పోలీ సులు అరెస్ట్‌చేసి రిమాండుకు తరలించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకా రం.. ఐస్‌సదన్ కళాంధర్‌నగర్ ప్రాంతానికి చెందిన తారీఫ్ హుస్సేన్(30) సం తోష్‌నగర్ ప్రాంతానికి చెందిన మహమ్మద్ జమీరుద్దీన్ బజాజ్‌లు కలిసి నిషేధిత ఈ సిగరెట్లను అవసరమైన వారికి విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. బ జాజ్ నిషేధిత ఈ సిగరెట్లను టోలీచౌకి నుంచి తక్కువ ధరకు తీసుకువచ్చి అవ సరమైన వినియోగదారులకు అధిక ధరలకు విక్రయిస్తూ వచ్చిన డబ్బులతో జ ల్సాలు చేస్తున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు సౌత్ ఈస్ట్‌జోన్ టాస్క్ ఫోర్స్, ఐస్‌సదన్ పోలీసులు సంయుక్తంగా గురువారం వహియాన్ మసీదు సమీ పంలో వినియోగదారులకు విక్రయిస్తుండగా తారీఫ్ హుస్సేన్, జమీరుద్దీన్‌లను పట్టుకోగా.. బజాజ్ పోలీసులను చూసి తప్పించుకున్నాడు. నిందితుల నుంచి రూ.40వేల విలువ చేసే వివిధ రకాల సిగరెట్లు, హోండా యాక్టివా వాహనం, ఒక యాపిల్ ఐ ఫోన్, రూ.2900 స్వాధీనం చేసుకొని రిమాండుకు తరలించారు.



టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్‌గౌడ్‌ను ఆయన నివా సంలో కలిసి దసరా శుభాకాం క్షలు తెలుపుతున్న మార్కెట్ వైస్ ఛైర్మన్ కోట్ల శ్రీనివాస్ - సైదాబాద్, ఆంధ్రజ్యోతి



గాంధీ విగ్రహానికి, లాల్ బహదూర్ శాస్త్రీ చిత్రపటానికి నివాళ్లు అర్పిస్తున్న హయత్‌నగర్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి



పెద్దఅంబర్‌పేట్‌లోని గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కమిషనర్ రవీందర్‌రెడ్డి, మేనేజర్ కిరణ్‌కుమార్, స్థానిక నాయకులు



చంపాపేటలోని గాంధీచౌరస్తాలో మహాత్మాగాంధీకి నివాళులు అర్పిస్తున్న కర్మన్‌ఘాట్ హనుమాన్ ఆలయ మాజీ ఛైర్మన్ రఘుమారెడ్డి తదితరులు

మహాత్మాగాంధీ, లాల్‌బహదూర్ శాస్త్రీలకు ఘన నివాళి

మన్సూరాబాద్, అక్టోబరు 3(ఆంధ్రజ్యోతి): సత్యం, అహింస మార్గాలతో ఎంతటి సమస్యనైనా పరి ష్కరించుకోవచ్చని చాటిచెప్పి దేశ సమాజాన్ని ఆ మార్గాల్లో నడిపించిన గొప్ప వ్యక్తి మన మహాత్మాగాం ధీ అని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్‌గుప్తా పేర్కొన్నారు. జైవాసవి అన్నపూర్ణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గురువారం నాగోల్ చౌరస్తాలోని గాంధీ విగ్రహం వద్ద మహాత్మాగాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉప్పల శ్రీనివాస్‌గుప్తా విచ్చేసి గాంధీ విగ్రహానికి పూలమా లలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సంఘం నాగోల్ శాఖ అధ్యక్షుడు జగిని అశోక్, ప్రధాన కార్యదర్శి అనిల్, కోశాధికారి సాయిరమేష్, సభ్యులు జూపల్లి శ్రీని వాస్, ప్రకాశ్‌కుమార్, రామనర్సింహారావు, మల్లికార్జున్, మంచాల శ్రీనివాస్ పాల్గొన్నారు.



నాగోల్ చౌరస్తాలోని గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఉప్పల శ్రీనివాస్‌గుప్తా

వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో..

గాంధీ జయంతి వేడుకలను మన్సూరా బాద్ వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో డివిజన్ పరిధి లోని సహారా ఫస్ట్‌గేటు సమీపంలో గల గాం ధీ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ సీనియర్ నాయ కుడు, వాసవీ క్లబ్ డిస్ట్రిక్ట్ ప్రోగ్రాం ఆఫీసర్ మొరిశెట్టి సంతోష్‌కుమార్ విచ్చేసి గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించా రు. కార్యక్రమంలో వాసవీ క్లబ్ మన్సూరా బాద్ డివిజన్ అధ్యక్షుడు సరాబు అంజి బాబు, ట్రెజరర్ లాబిశెట్టి లింగమయ్య, కరు ణాకర్, మల్లికార్జునరావు, శ్రీనివాస్‌గుప్తా, వెంపటి గోపి, రమేష్‌బాబు పాల్గొన్నారు.

హయత్‌నగర్ : హయత్‌నగర్‌లో మహా త్మాగాంధీ, మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రీ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ విగ్రహానికి, లాల్‌బహదూర్ శాస్త్రీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారు భాస్కర్, జిల్లా కార్యవర్గ సభ్యుడు ఉగాది ఎల్లప్ప, డివిజన్ అధ్యక్షుడు గంగని శ్రీను, నాయకులు పారంద మహేష్, గోవిందాచారి, జనార్దన్‌రెడ్డి, సురేష్‌రెడ్డి, నర్సింహ పాల్గొన్నారు.



చంపాపేటలో గాంధీకి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ డివిజన్ అధ్య క్షుడు శ్రీపాల్‌రెడ్డి, త్రివేణీ విద్యాసంస్థల ఛైర్మన్ సురేందర్‌రెడ్డి

చంపాపేట, హస్తినాపురంలలో..

చంపాపేట: చంపాపేట, హస్తినాపురం డివిజన్లలో గాంధీ జయంతి వేడుకలను ఆయా పార్టీల నేతలు, వి విధ సంఘాల నేతలు ఘనంగా జరుపుకున్నారు. చం పాపేటలోని గాంధీచౌరస్తాలో గాంధీజీ విగ్రహానికి పూ లమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.